దాతృత్వానికి ప్రతీక రంజాన్



ధర్మవరంలో ఈద్‌ముబారక్ చెప్పుకుంటున్న చిన్నారులు

- ఘనంగా ఈద్ - ఉల్- ఫిత్ర్
- ఈద్గాలకు పోటెత్తిన ముస్లింలు
- ఈద్ ముబారక్ చెప్పిన ప్రముఖులు



కదిరిలో ప్రార్థనల అనంతరం మత పెద్దలతో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మక్బూల్, మాజీ ఎమ్మెల్యే అత్తార్, ఇతర నాయకులు



పుట్టపర్తిలో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

కదిరి: దాతృత్వానికి ప్రతీక రంజాన్ అని ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు. 30 రోజుల పాటు నిష్టగా పాటించిన ఉపవాసాల (రోజా) వల్ల సర్వ మానవ సౌభ్రాతృత్వం, క్రమశిక్షణ, సహనం, దాతృత్వం, పవిత్ర జీవనం అలవడుతుందని, ఆ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ జీవితాంతం కొనసాగించాలనిసూచించారు. మానవాళిని పట్టి పీడిస్తున్న జబ్బులు, పేదరికం అంతరించి పోవాలని, సకాలంలో వర్షాలు కురవాలని, పాడి పంటలతో గ్రామాలు విరజిల్లాలని అల్లాహ్‌ను ప్రత్యేకంగా ప్రార్థించారు. కదిరి, పుట్టపర్తి, ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల్లోని ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. కదిరిలో పది ఎకరాలకు పైబడి విస్తీర్ణం కలిగిన ఈద్గా మైదానం ముస్లింలతో నిండిపోయింది. ఎప్పటిలాగే కదిరి–బెంగళూరు రహదారిపై కూడా కొందరు ప్రత్యేక సామూహిక ప్రార్థనలు చేశారు. ముస్లిం మత పెద్దలు అందరి చేత ప్రార్థనలు చేయించిన తర్వాత తమ సందేశాన్ని విన్పించారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త బి.ఎస్.మక్బూల్ అహ్మద్, ఇంకా పలువురు నాయకులు ఉదయాన్నే ముస్లింలతో కలిసి ఈద్గా మైదానం చేరుకొని సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలు తోటి మిత్రులు, బంధువులను ఇళ్లకు ఆహ్వానించి విందు ఇచ్చి సంతోషంగా గడిపారు. సామూహిక ప్రార్థనలు ముగిసేవరకూ పోలీసులు పట్టణంలో ట్రాఫిక్‌పై ఆంక్షలు విధించారు. ఆ దారిగుండా వాహనాలు వెళ్లకుండా దారి మళ్లించారు. ప్రార్థనల్లో మాజీ మంత్రి షాకీర్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, ఎస్‌ఎండీ ఇస్మాయిల్, సాదత్‌తో పాటు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

పుట్టపర్తి/ పుట్టపర్తి టౌన్: పుట్టపర్తిలోని మసీదుల్లో రంజాన్ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చాలా చోట్ల షేక్ ఇమాములు, ముతవల్లీలు రంజాన్ విశిష్టతను తెలియజేశారు. వేడుకల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్పీ రత్న ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

ఎన్‌పీకుంట: మండల వ్యాప్తంగా సోమవారం ఈద్ - ఉల్- ఫితర్‌ను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఎన్‌పీకుంటతో పాటు మండల పరిధిలోని పెడబల్లి,. ధనియానిచెరువు, మరికొమ్మదిన్నె, జౌకల, వెలిచలమల గ్రామాల్లోని ఈద్గాల వద్దకు ఉదయమే చేరుకున్న ముస్లింలు ఈద్-ఉల్-ఫిత్ర్ నమాజును ఆచరించారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలందరూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ నమాజు చేశారు.

బత్తలపల్లి: రంజాన్ మాసంలో చేపట్టే ఉపవాస దీక్షలు అత్యంత పవిత్రమైనవని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్ అన్నారు. సోమవారం బత్తలపల్లిలో రంజాన్‌ను పురస్కరించుకుని ఈద్గా మైదానంలో ముస్లింలు ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలకు కోటి సురేష్‌తో పాటు బత్తలపల్లి-1 ఎంపీటీసీ సభ్యులు కోటి నరేష్ కుమార్, నాయకులు సాకే సురేష్, మినమనూరి లోకేష్, చెడిపోతుల సోమశేఖర్ పరస్పరం ఈద్ ముబారక్ తెలుపుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు కరీంసాబ్, సత్తార్, జిలాన్, బాబ్‌జాన్, అబ్దుల్ రజాక్, టైలర్ బాబా, మౌలా, కాశీంవలి, జిక్రియా, దాదాపీర్, చికెన్ దాదా, అలీమౌలా, హసన్‌వలి, షేక్షావలి, షాషా, మహబూబ్‌బాషా, బాబావలి తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం అర్బన్: ధర్మవరం పట్టణంలో సోమవారం ఘనంగా రంజాన్ వేడుకలను నిర్వహించారు. కేతిరెడ్డికాలనీ సమీపంలోనున్న ఈద్గా మైదానంలో ముస్లింలు, మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు ఈద్‌ముబారక్ చెప్పుకున్నారు.

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని ఈద్గాలలో రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అలాగే కదిరి రోడ్డు గేట్ వద్ద ఈద్గా మైదానంలో ముస్లింలు ప్రత్యేక నమాజు చేశారు. మండల కేంద్రంలోని మత్తవల్లీలు, జమాత్, ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అమడగూరు: అమడగూరు, మహమ్మదాబాద్, తుమ్మల గ్రామాల్లోని ఈద్గాలో ముస్లింలు రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈద్గా వద్ద ముజావర్ చెప్పిన సారాంశాన్ని శ్రద్ధగా విన్నారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

ఓడీచెరువు : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో గల ఈద్గాలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఎంపీపీ తుమ్మల పర్వీన్ షామీర్‌బాషా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

నల్లచెరువు: మండల వ్యాప్తంగా ముస్లింలు రంజాన్ పండుగ వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మత పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ అని తెలిపారు.

తనకల్లు: మండల కేంద్రం తనకల్లుతో పాటు దుగినేపల్లి, కుంటమరవ, కొక్కంటి, చీకటిమానిపల్లి, కొక్కంటిక్రాస్, కోటూరు, ఈతోడు, బిళ్లూరివాండ్లపల్లి, బొంతలపల్లి తదితర గ్రామాల్లో సోమవారం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

తలుపుల : తలుపుల కుమ్మరపేటలోని ఈద్గా మైదానంలో మత పెద్ద అల్లాబక్ష్, గ్రామాల్లోని మత పెద్దల ఆధ్వర్యంలో ముస్లింలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరి నొకరు ఈద్ ముబారక్ అంటూ తెలుపుకొని, తమతమ ఇళ్లలో బంధు మిత్రులకు విందు భోజనాలు ఏర్పాటు చేశారు.

గాండ్లపెంట: మండల కేంద్రం గాండ్లపెంటతో పాటు తాళ్లకాల్వ, కమతంపల్లి, జీనులకుంట, మలమీదపల్లి, రెక్కమాను, కటకంవారిపల్లి, కటారుపల్లి గ్రామాల ఈద్గాల్లో రంజాన్ ప్రార్థనలను చేశారు.

చెన్నేకొత్తపల్లి: రంజాన్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చెన్నేకొత్తపల్లి, న్యామద్దెల, మేడాపురం, ఎన్‌ఎస్ గేట్ తదితర ప్రాంతాల్లోని ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయం ఆయా గ్రామాల్లోని మసీద్‌ల వద్ద నుంచి ఈద్గా మైదానానికి ర్యాలీగా తరలివెళ్లారు. అక్కడ పవిత్ర రంజాన్ విశిష్టతను మతపెద్దలు వివరించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు.

తాడిమర్రి: మండల కేంద్రం తాడిమర్రిలోని జామియా మసీదులో శివంపల్లి, అగ్రహారం, చిల్లకొండయ్యపల్లి, నార్శింపల్లి తదితర గ్రామాల ముస్లింలు రంజాన్ ప్రార్థనలు చేశారు.

కనగానపల్లి: మండలంలోని ముస్లింలు సోమవారం రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మామిళ్లపల్లి, తగరకుంట, నరసంపల్లి, తూంచర్ల గ్రామాల్లో సామూహిక ప్రార్థనలు చేశారు.



ఎన్‌పీ కుంట ఈద్గామైదానంలో సందేశం వినిపిస్తున్న ఖాజీ బాబ్జాన్



బత్తలపల్లిలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్



ధర్మవరం ఈద్గాలో ముస్లింల సందడి



తాడిమర్రిలో ఈద్గా వద్ద ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు



ముదిగుబ్బ ఈద్గాలో రంజాన్ విశిష్టతను వివరిస్తున్న దృశ్యం



గాండ్లపెంట ఈద్గా మైదానంలో సాముహిక ప్రార్థనలు



ఓడీ చెరువులో ఈద్గా వద్ద ముస్లింల ప్రార్థనలు



నల్లచెరువులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



తలుపుల కుమ్మరపేట ఈద్గా మైదానంలో ప్రార్థనలు



తనకల్లు ఈద్గా వద్ద రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు



ముదిగుబ్బ పాతూరు ఈద్గాకు వెళ్తున్న ముస్లింలు

క్లుప్తంగా

భక్తులతో కిక్కిరిసిన ఖాద్రీ ఆలయం



ఆలయానికి పోటెత్తిన భక్తజనం

కదిరి టౌన్: ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం సోమవారం భక్తులతో పోటెత్తింది. పరిసరాల ప్రాంతాల నుంచే కాకుండా కర్ణాటక, ఉమ్మడి చిత్తూరు, వైఎస్సార్, అనంతపురం జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఖాద్రీశుని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదలు అందజేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు దీపాలు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు.

ఆకట్టుకున్న కుంకాలాట



ఒంటికొండ దేవాలయం వద్ద కుంకాలు చల్లుకుంటున్న భక్తులు

చెన్నేకొత్తపల్లి: మండల పరిధిలోని ఒంటికొండలో అక్కదేవతల ఉత్సవాల్లో భాగంగా సోమవారం చివరి రోజు కుంకాలాట నిర్వహించారు. భక్తులు ఆలయ ప్రాంగణానికి చేరుకుని ఒకరిపై ఒకరు కుంకాలు చల్లుకున్నారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అంతకుముందు అక్కదేవతల విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేపట్టారు.

అమ్మవారి ఊరేగింపు



చౌడేశ్వరీదేవిని ఊరేగిస్తున్న ప్రజలు

అమడగూరు: ఎ.కొత్తపల్లిలో సోమవారం చౌడేశ్వరీ అమ్మవారిని ఘనంగా ఊరేగించారు. అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా ముందుగా 16 రోజుల పాటు 16 గ్రామాల్లో ఊరేగింపు చేయనున్నారు. ఏటా చైత్రమాసం ప్రారంభమయ్యే ఉగాది పండుగ రోజున అమ్మవారి ఊరేగింపు మొదలవుతుంది. ఇందులో భాగంగానే ఎ.కొత్తపల్లిలో అమ్మవారిని ప్రతి ఇంటి ముంగిటకు తీసుకెళ్లి పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు, వాయిద్యాల నడుమ యువకులు చిందులేశారు. అనంతరం పుట్లవాండ్లపల్లికి అమ్మవారిని తీసుకెళ్లారు.

అమ్మవారి హుండీ లెక్కింపు

అమడగూరు: మండల కేంద్రం అమడగూరులో ప్రసిద్ధిగాంచిన చౌడేశ్వరీ ఆలయంలోని అమ్మవారి హుండీని సోమవారం లెక్కించారు. ఈ నెల 12 నుంచి చౌడేశ్వరీ అమ్మవారి ఉత్సవాలు ప్రారంభం కానున్నందున హుండీ లెక్కించినట్లు ఆలయ ధర్మకర్త పాట్లూ పురుషోత్తమరెడ్డి పేర్కొన్నారు. గతేడాది జ్యోతి ఉత్సవాల నుంచి హుండీ ద్వారా రూ.5.76 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. హుండీ ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఉపయోగించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఏడాది ఉత్సవాల కోసం వెండి రథాన్ని కొనుగోలు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కవితా శివశంకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు సురేంద్రరెడ్డి, షబ్బీర్, కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, చంద్రానాయక్, డాక్టర్ సమరం, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం



మృతులకు నివాళులర్పిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

మడకశిర: ఆర్థిక ఇబ్బందుల కారణంగా పట్టణంలో ఆదివారం స్వర్ణకారుడు క్రిష్ణాచారి కుటుంబ సభ్యులు నలుగురు ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విశ్వబ్రాహ్మణ సంఘం పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అరుణాచార్య సోమవారం మడకశిరకు వచ్చి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

జైభీమ్ ర్యాలీ విజయంతం చేయండి



పోస్టర్లు విడుదల చేస్తున్న బహుజన చైతన్య వేదిక నాయకులు

పుట్టపర్తి టౌన్: ఏప్రిల్ 14న అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో పెనుకొండలో నిర్వహించే జై భీమ్ ర్యాలీ విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం పుట్టపర్తిలోని సాయి ఆరామంలో బహుజన చైతన్య వేదిక నాయకులు జైభీమ్ ర్యాలీ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు అవుతున్నా బహుజనులకు గుర్తింపు దక్కడం లేదన్నారు. అంబేడ్కర్ ఆశయాల సాధనకు బహుజనులు ముందుకు రావాలన్నారు. ర్యాలీకి జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కురుబ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి రవికుమార్, గౌరవాధ్యక్షులు బాబు, సలహాదారు రామాంజనేయులు, బహుజన చైతన్య వేదిక నాయకులు నరశింహులు, రాందాస్, బాబు, నరేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌గేట్ కూడలిలో బందోబస్తు



ఎన్‌ఎస్ గేట్‌లో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు



పోలీసు బందోబస్తు నడుమ లింగమయ్య మృతదేహాన్ని అంబులెన్స్‌లో తరలిస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి: టీడీపీ నాయకుల దాడిలో గాయపడిన రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కురుబ లింగమయ్య అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం కురుబ లింగమయ్య మృతదేహాన్ని అంబులెన్స్‌లో ఆయన స్వగ్రామం పాపిరెడ్డిపల్లికి తరలించేందుకు చర్యలు తీసుకున్నారు. కాగా.. మండల పరిధిలోని ఎన్‌ఎస్ గేట్ మీదుగా పాపిరెడ్డిపల్లికి మృతదేహాన్ని తరలించాల్సి రావడంతో పోలీసులు పకడ్బందీగా బందోబస్తు చేపట్టారు. రామగిరికి వెళ్లే రహదారిలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపారు. పోలీసు వాహనాల నడుమ కురుబ లింగమయ్య మృతదేహాన్ని ఆయన స్వగ్రామానికి తరలించారు.

ఎస్పీ రత్న పర్యవేక్షణ

శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ వి.రత్న పోలీసులను ఆదేశించారు. ఎన్‌ఎస్ గేట్ వద్ద బందోబస్తును పర్యవేక్షించారు. ఈ ప్రాంతంలో పరిస్థితి ఎలా ఉందని డీఎస్పీ, సీఐలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామగిరి మండలం పాపిరెడ్డిపల్లికి వెళ్లారు.



పిండి వంటలను తయారు చేస్తున్న మహిళలు



ప్రత్యేక పూజలు అందుకుంటున్న లక్ష్మీనరసింహస్వామి

సందడిగా వన భోజనాలు

తాడిమర్రి: ఏకపాదంపల్లిలో సోమవారం వనభోజనాల కార్యక్రమం సందడిగా సాగింది. ఉగాది పండుగ మరుసటి రోజున గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో వనభోజనాలకు వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. ఉదయం ఆరు గంటలకే గ్రామస్తులంతా ఇళ్లకు తాళాలు వేసి వంట పాత్రలను గంపలో ఎత్తుకొని ఆలయ ప్రాంగణంలోకి వెళ్లారు. రాహుకాలం ముగిసిన అనంతరం 9.30 గంటలకు పూజారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు ప్రత్యేక పూజల అనంతరం పిండి వంటలు చేసుకొని ఆరగించారు. అనంతరం మహిళలు ఉయ్యాలలు వేసుకొని ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. సాయంకాలం 6 గంటలకు ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో లక్ష్మీనరసింహస్వామి గ్రామంలో ఊరేగించారు. అనంతరం గ్రామస్తులు ఇళ్లకు చేరుకున్నారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు



ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న పోలీసులు

సాక్షి ఎఫెక్ట్..

బత్తలపల్లి: మండల కేంద్రమైన బత్తలపల్లి కూడలిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసులు చర్యలు చేపట్టారు. 'ట్రాఫిక్ అస్తవ్యస్తం' శీర్షికన 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి పోలీసులు స్పందించి ట్రాఫిక్‌పై దృష్టి సారించారు. ఇకపై కూడలిలో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా దుకాణాదారులు, టీస్టాళ్లు, ఫుట్‌పాత్ వ్యాపారులు, చిరు వ్యాపారులతో సమావేశం నిర్వహించి కొనుగోలుదారుల వాహనాలతో ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై చర్చిస్తామని ఏఎస్ఐ సోమశేఖర్ మూర్తి తెలిపారు. ముఖ్యంగా ఆటోవాలా వారితో సమావేశం నిర్వహించి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే భారీ జరిమానాలు విధించి రవాణా శాఖకు అప్పగిస్తామన్నారు.



బహుమతులు అందుకున్న కళాకారులతో నాట్యాచార్యులు బాబుబాలాజీ

ఆకట్టుకున్న నాట్య ప్రదర్శన

ధర్మవరం అర్బన్: పట్టణంలోని కొత్తపేట లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉగాది పండుగను పురస్కరించుకుని శ్రీ లలిత నాట్య కళానికేతన్ నాట్యాచార్యులు బాబు బాలాజీ, కమలా బాలాజీ, రామ లాలిత్య శిష్య బృందం చేసిన నాట్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఆదివారం రాత్రి ఆలయ ప్రాంగణంలో భరతనాట్యం, కూచిపూడి, అన్నమయ్య సంకీర్తనలకు నాట్యం చేసి వెంకటేశ్వరస్వామికి నృత్య నీరాజనం అందించారు. కళాకారులకు ఆలయ కమిటీ సభ్యులు బహుమతులు అందించారు.



నాట్యప్రదర్శన దృశ్యం

వక్ఫ్ బిల్లును ప్రవేశపెట్టొద్దు

చెన్నేకొత్తపల్లి: వక్ఫ్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టొద్దని ముస్లింలు డిమాండ్ చేశారు. రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం ఈద్గాకు చేరుకున్న ముస్లింలు నల్లబ్యాడ్జీలతో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ బిల్లుతో ముస్లింలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.

ముస్లింల నిరసన

బత్తలపల్లి: వక్ఫ్ సవరణ బిల్లు అంశంపై ముస్లింలు బత్తలపల్లిలో నిరసన తెలిపారు. సోమవారం రంజాన్ సందర్భంగా మసీదులో ప్రార్థనల అనంతరం ఈద్గామైదానానికి వెళ్తూ నల్లబ్యాడ్జీలు ధరించి.. వక్ఫ్ సవరణ బిల్లును తిరస్కరించాలని డిమాండ్ చేశారు. పలువురు ముస్లింలు మాట్లాడుతూ రాజ్యాంగం ముస్లింలకు ప్రసాదించిన హక్కులను వక్ఫ్ సవరణ బిల్లుతో కాలరాసే కుట్ర జరుగుతోందన్నారు. కార్యక్రమంలో మైనార్టీ యువత షేక్ షాషు, నడిమింటి షేక్షావలి, సయ్యద్ బాబ్‌జాన్, షేక్ ముబారక్, షేక్ ఖాశీంవలి, సయ్యద్ బాబా, షేక్ హసన్‌బాషా, నడిమింటి మహబూబ్‌బాషా, షేక్ ముబారక్, బాబావలి తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌ఎస్ గేట్ ఈద్గాలో నిరసన